ఈనాడు
నిర్మల్

రహదారి బాగు చేయించరూ..

వర్షానికి కొట్టుకుపోయిన తారు రోడ్డు

ముథోల్(బాసర), న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహారాష్ట్ర సరిహద్దులోని లాబ్ది గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో గ్రామస్థులు ఇతర గ్రామాలకు వెళ్లడానికి ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామానికి వచ్చిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

ఏకతాటిపై ఉందాం.. హామీలు సాధించుకుందాం

సంఘీభావం తెలుపుతున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు

నిర్మల్, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకుందామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం అన్నారు. ఆదివారమిక్కడ వారు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం డప్పు కొట్టి పాటలు పాడిన కళాకారులు, తమ కవితల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసిన కవులు, టెంట్ల కింద కూర్చొని ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన వారందరికీ ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ కమిటీలు వేస్తున్నామని చెప్పారు. కొంతమంది తామే ఉద్యమకారులమంటూ రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేసుకుని లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వారిని గత ప్రభుత్వం గుర్తించలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌నాయక్, నాయకులు శ్యామల ప్రశాంత్, చాకటి కిరణ్, యాటకారి సాయన్న, డా. ఉప్పు కృష్ణంరాజు, దేవేందర్, పాతర్ల హరీశ్, రాజులదేవి శ్రీనివాస్, నరహరి, గాజుల రవికుమార్, హరిప్రసాద్, సిలారి నవీన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంటల కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చర్యలు

'న్యూస్‌టుడే' ముఖాముఖిలో

● మార్కెటింగ్ శాఖ జేడీ పి.శ్రీనివాస్

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ వ్యవసాయం

రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కార్యాచరణ రూపొందించాం. పత్తి, సోయా తదితర పంట ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. వ్యాపారులు, దళారులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు పి.శ్రీనివాస్ హెచ్చరించారు. పత్తి, సోయా, ఇతర పంట ఉత్పత్తుల కొనుగోళ్లకు తమ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఆయనతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలివిగో..

? **ప్రశ్న :** పంట ఉత్పత్తుల కొనుగోళ్లకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

✔ **జవాబు :** ఉమ్మడి ఆదిలాబాద్‌లో 24 కేంద్రాలు ఉన్నాయి. మార్కెట్ల వారీగా క్రయవిక్రయాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా మార్కెట్ సిబ్బందితో ఏర్పాట్లు, ఇబ్బందులు తదితర వాటిపై చర్చించాం. రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించాం.

? : ఏటా పత్తి కొనుగోలులో తేమ శాతం నిర్ధారణలో సీసీఐ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది?

✔ : ప్రభుత్వ నిబంధనల మేరకు పత్తిలో 8 శాతం తేమ ఉంటే మద్దతు ధర చెల్లిస్తారు. అంతకంటే ఎక్కువ ఉంటే ఒక శాతానికి కిలో ధర కోత ఉంటుంది. ఇలా 12 శాతం తేమ వరకు సీసీఐ కొనుగోలు చేస్తోంది. తేమ శాతాన్ని మూడు సార్లు తీసుకొని, సగటు తేమను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పాం. ప్రారంభంలో సహజంగానే తేమ ఎక్కువగా ఉంటుంది. రైతులు పత్తిని ఆరబెట్టుకొని తీసుకొస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

? : పత్తి క్రయవిక్రయాల్లో సీసీఐ, వ్యాపారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి?

✔ : సమగ్ర సర్వే ఆధారంగా ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్న రైతుల నుంచి మాత్రమే పంటను కొనుగోలు చేస్తారు. రైతులు ఇతరులకు తమ పట్టాపాసు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లు ఇవ్వొద్దు. దళారులు, వ్యాపారులు ఎవరైనా ప్రభుత్వాన్ని మోసగించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు.

? : పత్తి సాగు పెరిగిన నేపథ్యంలో ఈ సీజన్‌లో ఎక్కువగా వస్తుందని అంటున్నారు?

✔ : గతేడాది 28.72 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా 20 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చింది. ఈ సీజన్‌లో 22.58 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వస్తుందని అంచనా.

? పంటను కొనుగోలు చేస్తున్నా. డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదంటున్నారు?

✔ : పత్తిని సీసీఐ, సోయాను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తోంది. వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. పంటను విక్రయించే రైతులు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం ఉన్నది లేనిది ముందే తెలుసుకుంటే ఇబ్బందులు ఉండవు.

? : పంట నిర్ధారణలో ఏటా రైతులు ఇబ్బందులు పడుతున్నారు? తిరిగి మార్కెట్లో బారులు తీరి నిలబడాల్సి వస్తోంది?

✔ : పంట కొనుగోలులో వ్యవసాయ శాఖ చేపట్టిన పంటల సమగ్ర సర్వే వివరాలను ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఆధార్ నెంబరుతో రైతు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశాడనేది తెలుస్తుంది. పత్తిలో ఎకరానికి 12 క్వింటాళ్లు, సోయాలో ఆరు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. మార్కెట్‌కు వచ్చిన తర్వాత ఇబ్బంది కలగకుండా ఆధార్‌తో రైతు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశాడనేది ముందే తెలుసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రహదారిపై మొక్కజొన్నలు

● రాకపోకలకు అవస్థలు

చింతల్‌చాంద మార్గంలో రహదారిపై నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు

పగిలిన టైర్‌ను మార్చుతున్న చోదకుడు

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: పంట ఉత్పత్తులను ఆరబోసుకునేందుకు రహదారిని వాడుకుంటున్న కర్షకులు.. వాహనాలు వాటిపైకి రాకుండా ఏర్పాటుచేస్తున్న బండరాళ్లు వాహనదారులను ప్రమాదాల బారిన పడేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటన లక్ష్మణచాంద మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. నిర్మల్ నుంచి చింతల్‌చాందకు లక్ష్మణచాంద-చామన్‌పెల్లి గ్రామాల మీదుగా ప్రధాన రహదారిపై నిత్యం ఆర్టీసీ బస్సు రాకపోకలు సాగిస్తుంటుంది. ప్రధాన రహదారిపై సగం వరకు మొక్కజొన్నలను ఆరబోసిన రైతులు వాటిని వాహనాలు తొక్కకుండా బండరాళ్లను ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎదురుగా వస్తున్న వాహనాన్ని చూసి చోదకుడు బస్సును మక్కలవైపు తిప్పగా బండరాయి తగిలి బస్సు టైర్ పగిలిపోయింది. చోదకుడు బస్సు టైర్‌ను మార్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన జరగగానే ఈ మార్గంలో రహదారిపై మొక్కజొన్నలను ఆరబోసిన కర్షకులు వెంటనే బండరాళ్లను తొలగించటం కనిపించింది.

మీనం కోటాలో కోత!

● సగానికి తగ్గిస్తూ నిర్ణయం ● వారం రోజుల్లో చేపపిల్లల విడుదలకు ఏర్పాట్లు

నిర్మల్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం జలవనరుల్లో ఉచితంగా చేప పిల్లలను వదులుతోంది. ఎనిమిదేళ్లుగా పైసా ఖర్చు లేకుండా మత్స్యకారులు ఆ చేపలను విక్రయించుకుని జీవనోపాధి పొందుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ పథకం అమలుపై సందిగ్ధం నెలకొంది. కొంత ఆలస్యమైనా ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీకి సిద్ధమైంది. కానీ కోటాలో కోత విధించింది. లక్ష్యంలో 50 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి ఆమోదం తెలిపింది.

జిల్లాలో మత్స్య పారిశ్రామిక సంఘాల వివరాలు



చేపలు పడుతున్న మత్స్యకారులు

గతంలో చేప పిల్లల పంపిణీ టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు ఇతర రాష్ట్రాల నుంచి సైజు చిన్నగా ఉన్న వాటిని తీసుకొచ్చేవారు. మత్స్యకారులు వద్దన్నా వినకుండా చెరువుల్లో వదిలేవారు. అవి ఇక్కడి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక దిగుబడి రాకపోవడంతో గత భారాస ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కరణలతో ఉచిత చేప పిల్లల పంపిణీకి ఆమోదం తెలిపింది. గుత్తేదారుల ఎంపిక మొదలు చేప పిల్లల పెంపకం కేంద్రాలను ప్రత్యేక బృందాలు తనిఖీ చేసి నిర్దేశించిన గుత్తేదారులకు లక్ష్యం ఖరారు చేశారు. పూర్తినీటితో నిండిన చెరువుల్లో 45 రోజుల వయసుతో ఉన్న 35-40 మి.మీ. పొడవు ఉండే చేప పిల్లలను వదులుతారు. ప్రాజెక్టులు, పెద్ద చెరువుల్లో 75 రోజుల వయసు కలిగిన 80-100 మి.మీ. పొడవు ఉండే చేప పిల్లలను వదులుతారు. వారం రోజుల్లో వదలడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది అయిదు ఏజెన్సీలు టెండర్లు దక్కించుకోగా.. ఈ సారి మూడు ఏజెన్సీలకు మాత్రమే అవకాశం ఇచ్చారు. చిన్న చేప పిల్లకు 0.65 పైసలు, పెద్ద చేప పిల్లకు రూ.1.74 చొప్పున ధర నిర్ణయించారు.

చేప కిలో సైజుకు చేప పెరగాలంటే.. నాలుగైదు నెలలు పడుతుంది. ఏటా జులై, ఆగస్టు మాసాల్లో పిల్లలను వదిలిపెట్టడంతో అదే ఏడాది డిసెంబరు, మరుసటి ఏడాది జనవరి నుంచి మత్స్యకారులు చేపలు పట్టుకుని విక్రయించుకునే వారు. ఇప్పుడు చేప పిల్లలను ఆలస్యంగా వదిలి పెడుతుండటంతో ఎదుగుదలపై ప్రభావం పడకుండా అక్టోబరు మాసంలోనే పంపిణీ ప్రక్రియ పూర్తికి ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన మత్స్యకారుల సంఘాల వినతుల మేరకు అన్ని చెరువులతోపాటు కుంటల్లో చేప పిల్లలు పంపిణీ చేయనున్నారు. ఎనిమిదేళ్లుగా జిల్లాలోని 456 చెరువుల్లోనే చేప పిల్లలను విడుదల చేయగా.. ఈ సారి అదనంగా మరో 188 చెరువులు, కుంటల్లో చేప పిల్లలను విడుదల చేయనున్నారు.

ఇబ్బందులు ఉండవు:

విజయ్ కిరణ్‌కర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, నిర్మల్

అక్టోబరు నెలాఖరు వరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువు లన్నింటిలోనూ చేప పిల్లలను విడుదల చేస్తాం. నాలుగైదు నెలల్లో పెద్ద సైజుగా మారి విక్రయించేందుకు వీలుంటుంది. ఈ సారి ప్రతిపాదించిన చేప పిల్లల పంపిణీ లక్ష్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం విడుదల చేస్తున్నాం.

నిలిచిన పనులు.. చదువుకు ఆటంకాలు

● కనీస సౌకర్యాలు కరవు.. ఇదీ సర్కారు బడుల పరిస్థితి

అసంపూర్తిగా అదనపు తరగతి గదుల నిర్మాణం

నిర్మల్‌లోని మంజులాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మన ఊరు, మన బస్తీ-మన బడి కింద రూ.1.17 కోట్లతో వివిధ పనులు చేపట్టారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందుతోంది. సరిపడా ఉపాధ్యాయులు ఉండటంతో ప్రస్తుతం 290 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పిల్లల సంఖ్యకు తగ్గట్టుగా తరగతి గదులు లేవు. అదనపు తరగతి గదులు, వంట-భోజనశాల, మూత్రశాలలు, మరుగుదొడ్లు తదితర పనులు ఎక్కడికక్కడ నిలిచి సుమారు రెండేళ్లవుతోంది. ఏళ్లపాటు మన్నికగా ఉండాల్సినవి నాణ్యత లేకపోవడంతో అప్పుడే కిటికీల పైభాగంలోని నిర్మాణాలు కూలిపోయాయి. బాలికలు, సిబ్బంది అక్కడ ఉన్న రెండు మూత్రశాలలు, మరుగుదొడ్లు మాత్రమే వినియోగించుకోవాల్సిన పరిస్థితి. బాలురు ఆరుబయటకు వెళ్తున్నారు. కిటికీలు లేక ఈగలు, దోమలు గదుల్లోకి వస్తున్నాయి. ఇలా చెప్పుకుంటే వెళ్తే అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఇలాంటివి జిల్లాలో పలు చోట్ల ఉన్నాయి.

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:

సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో సమస్యల మధ్య చదువులు సాగించే పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'మన ఊరు, మన బస్తీ- మన బడి' పనులకు నిధుల మంజూరు లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఫలితంగా కనీస మౌలిక వసతులు కరవై పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

మన ఊరు-మన బడి వివరాలు.. (నిధులు రూ.కోట్లలో..)

ఎంపిక	పూర్తి	అసంపూర్తి	అంచనావ్యయం	మంజూరు
260	150	110	83	41

అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో..

బడులు	పూర్తి	అంచనావ్యయం	మంజూరు
608	512	20	9.20

ఇబ్బందుల మధ్య..

జిల్లాలో మన ఊరు, మన బస్తీ-మన బడి కింద రూ.30 లక్షల లోపు విలువైన పనులు అవసరమైన పాఠశాలలను మొదట ఎంపిక చేసి ప్రారంభించారు. ఇందులో మండలానికి రెండు చొప్పున మొత్తం 38 చోట్ల ఆదర్శ బడులుగా తీర్చిదిద్దారు. అనంతరం అంతకుమించి ఉన్న వాటికి టెండరు పద్ధతిన చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా అన్నింటికీ ఆమోదం తెలిపారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులకు బిల్లులు చెల్లింపులు లేక పోవడంతో పనులు ఎక్కడికక్కడ నిలిపివేశారు. గతంలో ఉన్న గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లను కూల్చివేసిన చోట్ల ప్రస్తుతం పిల్లర్లు, స్లాబుల స్థాయిలో నిర్మాణాలున్నాయి. పనుల పర్యవేక్షణ బాధ్యతలు పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, పురపాలిక, టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీలకు అప్పగించారు. పనుల వేగవంతంపై చూపిన ప్రత్యేకత నాణ్యత విషయంలో కనిపించకపోవడంతో ఏళ్లపాటు మన్నాల్సిన కట్టడాలు అప్పుడే కూలిపోతున్నాయి. వర్షాలకు పైకప్పులు ఉరుస్తున్నాయి. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని ఇబ్బందులు తీర్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం:

ఎ.రవీందర్‌రెడ్డి, డీఈవో, నిర్మల్

మన ఊరు, మన బస్తీ- మన బడి పనుల విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాం. అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్నవి త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేకత కనబరుస్తున్నాం. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నా

ఎలుకలతో వరి పంటకు నష్టం

దస్తురాబాద్, న్యూస్‌టుడే: ఓ వైపు వన్యప్రాణులు, కోతుల నుంచి పంటలను కాపాడుకుంటున్న రైతులకు ఎలుకలు వరికి నష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం వరిపంట పొట్టదశలో ఉండగా ఎలుకలు కొరికి పాడు చేస్తున్నాయి. చేతికందే సమయంలో ఎలుకలు పంటలను పాడు చేయడంతో రైతులు కాపాడుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వరిలో నిండుగా నీటిని ఉంచుకుంటే ఎలుకలను నివారించుకోవచ్చని, నివారణ మందులను వినియోగించుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
స్నేహశీలి, కార్యదీక్షాపరులు మా మిత్రులు శ్రీ పోల ధర్మరాజ్‌గారు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ పోల ధర్మరాజ్- సులోచన
PSHM, MPPS- జౌళి, మం॥ సారంగపూర్
R/o. కురన్నపేట్, నిర్మల్
[illegible] SGT, MPPS జౌళి | [illegible] Rtd. PS HM R/o.మంజులాపూర్ | గుండా [illegible] HM.PS దుప్పుతాండ
[illegible] Ex. సర్పంచ్, జౌళి | [illegible] AWT PACS Director, జౌళి | [illegible] AWT జౌళి | [illegible] పంచాయతీ కార్యదర్శి, జౌళి
గట్టు సురేందర్ EGS ఫీల్డ్ అసిస్టెంట్, జౌళి | సయ్యద్ జమాల్ PTW | బింగాల ముత్తవ్వ MDM | విద్యార్థిని, విద్యార్థులు, జౌళి

పదవీ విరమణ శుభాకాంక్షలు
33 సం॥రాల విధి నిర్వహణలో, అంకితభావంతో విద్యుత్ శాఖలో తన విధులను నిర్వర్తించి అందరి మన్ననలు పొందిన మా మామయ్య శ్రీ అర్కారి అశోక్‌రాజ్ Sr. L.I గారు నేడు పదవీ విరమణ పొందుతున్న వేళ వారికి మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు.
శ్రీ అర్కారి అశోక్‌రాజ్-శ్రీమతి సుజాత
Senior Line Inspector, TGNPDCL
SLI/OP/Laxmanachanda
R/o. ప్రియదర్శినినగర్, నిర్మల్
అల్లుడు కూతురు మనుమరాలు
కట్ల వెంకటేష్-హిమవర్షిణి
Fireman
మహాన్వి

పదవీ విరమణ శుభాకాంక్షలు
స్నేహశీలి, కార్యదీక్షాపరులు మా మిత్రులు శ్రీ జొన్న వినోద్‌కుమార్ గారు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభసందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
శ్రీమతి&శ్రీ జొన్న వినోద్‌కుమార్-విజయలక్ష్మి
Dy.Para Medical Officer, Dy. DM&HO Office, NIRMAL
గంగిశెట్టి ప్రవీణ్‌కుమార్ శ్రీ వెంకటేశ్వర కిరాణా | నీల రవికుమార్ వైద్య ఆరోగ్యశాఖ
[illegible] శ్రీ లక్ష్మి రైస్‌మిల్, గాజులపేట | [illegible] డి. రమేష్ కిరాణా | [illegible] పోస్టల్ ఏజెంట్, నిర్మల్ | [illegible] వైద్య ఆరోగ్యశాఖ రిటైర్డ్
[illegible] నారాయణరెడ్డి మార్కెట్ | [illegible] వైద్య ఆరోగ్యశాఖ PHC [illegible] | [illegible] సిల్వర్ మర్చంట్ | [illegible] రాజా టాక్స్ కన్సల్టెంట్
గుంటివార్ సుధాకర్ లెక్చరర్ | [illegible] రమేష్ శ్రీ సరస్వతి బుక్ డిపో | [illegible] రిటైర్డ్ ప్రిన్సిపాల్ | [illegible]
అనంతుల శేఖర్ [illegible] | [illegible] రాజేందర్‌రెడ్డి LIC అడ్వయిజర్, నిర్మల్ | [illegible] | [illegible] ZPHS, [illegible]

ఉద్యోగ విరమణ శుభాభినందనలు
[illegible] 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికి అంకితమై నేడు 30.09.2024న ఉద్యోగ విరమణ పొందుతున్న [illegible] శ్రీ దొండి సుధాకర్ SA (Bio. Sci) గారికి హార్దిక శుభాకాంక్షలు... [illegible]
శ్రీమతి & శ్రీ దొండి ఉమారాణి - సుధాకర్ SA (Bio. Sci)
MP UPS కాల్వ, మం॥ దిలావర్‌పూర్, R/o. నిర్మల్.
ఎల్. రాంచందర్ SA (Social) ZPHS [illegible] | కె. అంజలి SA (English) ZPHS లోకేశ్వరం | ఎం.ఎ. సుజాత SA (Bio.Sci) ZPHS లోకేశ్వరం
సమస్త PRTU TS ప్రాథమిక సభ్యులు దిలావర్‌పూర్ మండలం | సమస్త విద్యార్థిని, విద్యార్థులు MDM సిబ్బంది, MP UPS కాల్వ

TUTF మిత్రునికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ పోల ధర్మరాజ్ - సులోచన
PSHM, MPPS, జౌళి, మం॥ సారంగాపూర్, TUTF జిల్లా కోశాధికారి
శుభాకాంక్షలతో..
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF) నిర్మల్ జిల్లా శాఖ
[illegible]
జై TUTF జైజై TUTF

పదవీ విరమణ శుభాకాంక్షలు
స్నేహశీలి, కార్యదీక్షాపరులు మా వియ్యంకుడు శ్రీ పోల ధర్మరాజ్‌గారు నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ పోల ధర్మరాజ్- సులోచన
PSHM, MPPS- జౌళి, మం॥ సారంగపూర్
R/o. కురన్నపేట్, నిర్మల్
నామాయి పెద్ద- సాయన్న Rtd SA
నామాయి మధురిమ- రాంసతీష్ Software (అవ్యక్త్, చోటు)
నామాయి సౌమిక- హరీష్ (Sr. Manager Bank of Maharastra) ([illegible], విరలాక్షి)
నామాయి సింధుమిత్ర- అరుణ్ Canada, గ్రా॥ దిలావర్‌పూర్

పదవీ విరమణ శుభాకాంక్షలు
అమ్మ-నాన్న: కీ॥శే॥ జొన్న గంగారాం-కీ॥శే॥ లక్ష్మీబాయి గార్ల దివ్య ఆశీస్సులతో.
గత 32 సం॥లుగా కుష్టువ్యాధి నిర్మూలనకు ఎనలేని సేవలు అందించిన మా నాన్న శ్రీ జొన్న వినోదకుమార్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.. వారి శేషజీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ...
శ్రీమతి&శ్రీ జొన్న వినోదకుమార్-విజయలక్ష్మి గార్లు
Dy. Para Medical Officer, Dy.DMHO, Office, Nirmal
కూతుర్లు- అల్లుళ్ళు:
ఎర్రవార్ సచిన్‌కుమార్ USA-మెహర్ సుధ USA
మనుమళ్ళు: శౌర్య, సాహిత్
కిస దినేష్‌కుమార్-అక్షర USA USA
వియ్యంకులు: ఎర్రవార్ సాయినాథ్-సువర్ణ, భైంసా; కిస సంపత్‌కుమార్-మాధవి, హన్మకొండ
మామయ్య-అత్తమ్మ: కాశెట్టి విశ్వనాథం- కీ॥శే॥ సుశీల, పోచంపాడ్

పదవీ విరమణ శుభాకాంక్షలు
కీ॥శే॥ శ్రీరాముల రాజగంగు-కీ॥శే॥ లక్ష్మీనారాయణ గార్ల దివ్య ఆశీస్సులతో
గత 42 సం॥లుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మా నాన్న శ్రీ శ్రీరాముల మురళి గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు, వారి శేష జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని మనసారా కోరుకుంటూ.. అభినందనలతో..
శ్రీమతి & శ్రీ శ్రీరాముల రాజ్యలక్ష్మి- మురళి గార్లు
Sr.Asst, TGNPDCL ఖానాపూర్
R/o. మంజులాపూర్, నిర్మల్
కుమారులు-కోడళ్ళు, మనుమడు, మనుమరాళ్ళు
శ్రీరాముల సౌమ్యరాణి-లక్ష్మీనారాయణ / మనుమడు: S.విహాంక్ సూర్య
శ్రీరాముల సురవ్య-మహేష్‌బాబు / మనుమరాలు: ఆద్య
శ్రీరాముల కవిత-అవినాష్ / మనుమరాలు: గుణశ్రీ

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
గత 32 సం॥రాలుగా అబ్కారి (ఎక్సైజ్) డిపార్ట్‌మెంట్‌లో వివిధ హోదాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లాలలో పని చేసి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మా నాన్న గారు శ్రీ దీపక్ దేశ్‌పాండే గారికి ఇవే మా హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.
శ్రీమతి, శ్రీ అంజలి దేశ్‌పాండే-దీపక్ దేశ్‌పాండే గార్లు
Prohibition & Excise Inspector
Prohibition & Excise Station- Asifabad
శుభాకాంక్షలతో...
అమ్మ-నాన్న: సుశీల బాయి దేశ్‌పాండే- కీ॥శే॥ గజానన్‌రావు దేశ్‌పాండే
ఆకాష్ దేశ్‌పాండే M.Sc. Cyber Security-UK
ఆదిత్య దేశ్‌పాండే MBA-కెనడా
సమస్త కుటుంబసభ్యుల ఆశీస్సులతో...

పదవీ విరమణ శుభాకాంక్షలు
అమ్మ-నాన్న కీ॥శే॥ అర్కారి లక్ష్మీబాయి-కీ॥శే॥ రాజలింగం గార్ల దివ్య ఆశీస్సులతో
గత 33 సం॥లుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మా నాన్న శ్రీ అర్కారి అశోక్‌రాజ్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు, వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని మనసారా కోరుకుంటూ ...
శ్రీమతి & శ్రీ అర్కారి సుజాత అశోక్‌రాజ్ గారు
Senior Line Inspector, TGNPDCL
SLI / OP / Laxmanachanda, R/o. ప్రియదర్శినినగర్, నిర్మల్
అభినందనలతో...
కూతురు - అల్లుడు కట్ల హిమవర్షిణి- వెంకటేశ్ Fire Police
మనుమరాలు: మహన్వి
కూతురు అర్కారి నీలిమ Software Hyd, Deloite Company
కుమారుడు: అర్కారి అజిత్‌కుమార్ Software Hyd, SAP Consultant

(c) eenadu

దసరాకు 412 ప్రత్యేక బస్సులు

● ప్రయాణికుల చేరవేతకు ఆర్టీసీ కార్యాచరణ

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ అర్బన్ : దసరా, బతుకమ్మ పండగల నేపథ్యంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసింది. సంస్థకు ఆదాయాన్ని పెంచడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినప్పటి నుంచి ఆర్టీసీలో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది. గతంలో రోజుకు సగటున 1.50 లక్షల మంది ప్రయాణిస్తే మహాలక్ష్మి పథకం తర్వాత అది 2.75 లక్షలకు చేరుకుంది. అందులో మహాలక్ష్మి ప్రయాణికులే 1.50 లక్షల మంది ఉండటం గమనార్హం. సగటున 90 శాతం ఆక్యుపెన్సి రేషియో(బస్సుల్లో సీట్లు, ప్రయాణికుల నిష్పత్తి) నమోదవుతోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆదిలాబాద్ రీజియన్ వ్యాప్తంగా ఆరు డిపోల పరిధిలో 412 బస్సులను హైదరాబాద్‌కు నడిపేందుకు సిద్ధమైంది.

ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

అక్టోబరు 1 నుంచి సర్వీసులు ప్రారంభం

ప్రభుత్వం పండగల నేపథ్యంలో అక్టోబరు 2 నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. కళాశాలల్లో చదివే విద్యార్థులు, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్న వేలాది మంది పండగకు సొంతూళ్లకు పయనమవుతారు. వారిని దృష్టిలో ఉంచుకుని అక్టోబరు 1 నుంచి 11 వరకు రీజియన్ పరిధిలోని ఆదిలాబాద్, ఉట్నూరు, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి హైదరాబాద్‌కు అక్కడి నుంచి డిపోలకు రాకపోకలు సాగించేందుకు 412 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఇందులో 120 బస్సులు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపనున్నారు. సూపర్ లగ్జరీ, గరుడ, లహరి బస్సులు 282 వరకు నడపనున్నారు. పండగ తర్వాత తిరుగు ప్రయాణంలో మళ్లీ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడపేందుకు ఏర్పాట్లు చేశారు.



ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

- సోలోమన్, ఆర్టీసీ రీజనల్ మేనేజరు

దసరా, బతుకమ్మ పండగలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులను హైదరాబాద్ నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆరు డిపోల పరిధిలో 412 బస్సులను ఏర్పాటు చేశాం. తిరుగు ప్రయాణంలో సైతం రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి.

నవరాత్రి ఉత్సవాల వేళ బాసరలో ఆర్జిత సేవలు నిలిపివేత

ముధోల్(బాసర), న్యూస్‌టుడే: బాసర సరస్వతి మాత ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 12వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో జరిగే పలు ఆర్జిత పూజలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈఓ విజయరామారావు తెలిపారు. వచ్చే నెల 3 నుంచి 11వ తేదీ వరకు అభిషేకం ఉండదని చెప్పారు. 9న అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా వేకువజాము నుంచి సాయంత్రం వరకు అక్షరాభ్యాసాలు తప్ప మిగతా ఆర్జిత సేవలేవీ ఉండవని చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా వీఐపీ పాస్‌లను అనుమతించమని పేర్కొన్నారు. 11,12,13 తేదీల్లో ఆలయంలో చండీహోమం నిర్వహించబోమని తెలిపారు. 9వ తేదీన దసరా రోజున ఉదయం 10 గంటల తర్వాత అక్షరాభ్యాసాలు చేయిస్తామని చెప్పారు.

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే చదువుకోగలుగుతారు. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విద్యార్థుల్లోని మానసిక, శారీరక లోపాలతోపాటు అభ్యసన లోపాలు గుర్తించి వైద్యం అందిస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. ఇందులో భాగంగా లోపాలు గుర్తించి బాధిత విద్యార్థులకు సరైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 'ప్రశస్త్' అనే ప్రత్యేక యాప్‌ను విద్యాశాఖ రూపొందించింది. అయితే ఉపాధ్యాయులే తమ దగ్గర చదువుకుంటున్న పిల్లలను నేరుగా పరీక్షించి వారిలోని లోపాలను ఇందులో నమోదు చేయనున్నారు. వీటి ఆధారంగా అధికారులు బాధిత విద్యార్థులకు సరైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోనున్నారు.

-న్యూస్‌టుడే, దండేపల్లి, బేల

DIKSHA
PRASHAST

ఆరోగ్య 'ప్రశస్త్'

● విద్యార్థుల్లోని లోపాల గుర్తింపునకు ప్రత్యేక యాప్

విద్యార్థుల నమోదుపై శిక్షణ పొందుతున్న రిసోర్స్‌పర్సన్లు

నమోదు ఇలా..

ముందుగా అన్ని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ చరవాణిలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఉపాధ్యాయులు తమ పేరు, పని చేస్తున్న పాఠశాల, మొబైల్ సంఖ్య, ఐడీ తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఆ తర్వాత విద్యార్థుల పేర్లు, ఒక్కో విద్యార్థిని పరీక్షించి వివరాలు నమోదు చేస్తారు.

64 ప్రశ్నలు

ఉపాధ్యాయులు తమ చరవాణిలో విద్యార్థులకు సంబంధించి 64 ప్రశ్నలుంటాయి. వీటికి సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

పార్ట్ 1లో

శిక్షణ పూర్తయిన దగ్గర నుంచి అక్టోబరు 26 వరకు కొనసాగనుంది. ఈ యాప్‌లో ఉండే విద్యార్థికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బోధన సమయంలో విద్యార్థులను పరిశీలించాలి. శారీరక, మానసిక సమస్యలతోపాటు బాగా చదువుతున్నాడా, అక్షరాలు గుర్తు పడుతున్నాడా, నత్తిగా మాట్లాడటం, చిన్న చిన్న విషయాల్లో సైతం వెనుకబడి ఉంటున్నాడా తదితర అంశాలు గమనించి నమోదు చేయాలి.

పార్ట్ 2లో

అక్టోబరు 27 నుంచి నవంబరు 14 వరకు దీన్ని కొనసాగిస్తారు. ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు బోధించే ఉపాధ్యాయులు లోపం ఉన్న వారిని గుర్తించి పరిశీలిస్తారు. వైద్యులకు నివేదిస్తారు. దీని ఆధారంగా వైద్యులు అవసరమైన చికిత్సలు అందిస్తారు.

పకడ్బందీగా అమలు

ఎస్.యాదయ్య, జిల్లా విద్యాధికారి, మంచిర్యాల

ప్రశస్త్ యాప్‌ను పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం ఉపాధ్యాయులందరూ తమ విద్యార్థుల వివరాలు నమోదు చేసేలా అవగాహన కల్పిస్తున్నాం.

శిక్షణ పూర్తి :

ఇందుకోసం ప్రతీ మండలానికి ఒక రిసోర్స్‌పర్సన్‌ను ఎంపిక చేశారు. వీరికి జిల్లా కేంద్రాల్లో ఇప్పటికే శిక్షణ అందజేశారు. వీరు మండల, కాంప్లెక్స్ కేంద్రాల్లో ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వివరాలు నమోదు చేసేలా చూడాలి.

ఉమ్మడి జిల్లాలో వివరాలు

● జిల్లా	● పాఠశాలలు	● విద్యార్థులు
ఆదిలాబాద్	1,432	1,25,280
కుమురంభీం	1,248	85,970
మంచిర్యాల	1,044	1,04,387
నిర్మల్	1,034	1,11,836

ఆత్మరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ ఆత్మరక్షణకు తగిన ప్రాధాన్యమివ్వాలని, ఇందుకు కరాటే వంటి యుద్ధవిద్యను నేర్చుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. చుక్క ధర్మరాజ్ స్మారకార్థం నిర్మల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1,200 మంది క్రీడాకారులు పలు విభాగాల్లో పోటీపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కరాటేలో శిక్షణ పొందడం వల్ల మానసికంగా, శారీరకంగా చురుకుగా తయారవుతారన్నారు. వచ్చిన క్రీడాకారులందరినీ అభినందించారు. అనంతరం పోటీలు జరిపి విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయనిర్ణేత రాపోలు సుదర్శన్, వైద్యుడు ఉప్పు కృష్ణంరాజు, తేజేందర్ సింగ్, కొండాజి శ్రీకాంత్, భూషణ్, స్వామి, సాయికృష్ణ, మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

చదరంగం ఆటలో బాలికలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం: జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-15 బాలబాలికల చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన క్రీడల అధికారి కె.పార్థసారథి హాజరై మాట్లాడుతూ.. మనిషి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు చదరంగం ఆట ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబరు 29న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పోటీల నిర్వాహకుడు నన్నపు స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీఈటీలు వినోద్, సాయి, నాగిరెడ్డి, కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు.

మూడో వర్గానికి ఇక గుర్తింపు

● ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే :

ఏళ్లుగా ట్రాన్స్‌జెండర్లు సమాజంలో వివక్షకు గురవుతున్నారు. సరైన ఉపాధి అవకాశాలు దొరకక నగరాలు, పట్టణాల్లో భిక్షాటన చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇలాంటి వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గుర్తింపు కార్డుల జారీకి ఉపక్రమించింది. గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం-2019 తీసుకొచ్చినా.. చాలా మందికి దీనిపై సరైన అవగాహన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి గుర్తింపు కార్డులున్న వారికి స్వయం ఉపాధి కోసం శిక్షణలు, ఆర్థికసాయం, వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనే వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ద్వారా వీరి బాగోగులు చూస్తున్నారు.

HOME
NOTIFICATION

ట్రాన్స్‌జెండర్‌గా గుర్తింపు పొందిన వారు తాము ఏ జెండర్‌గా గుర్తించుకుంటున్నారో అది పొందే హక్కు ఉంటుంది. ఇందుకోసం దరఖాస్తు చేసేందుకు కేంద్రం ట్రాన్స్‌జెండర్ నేషనల్ పోర్టల్ (http:///transgender.dosje.gov.in)ను ప్రవేశపెట్టింది. ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలి. అది నేరుగా సంబంధిత జిల్లా కలెక్టర్ లాగిన్‌కు వెళ్తుంది. అక్కడి నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖలోని సీడీపీవోలకు పంపిస్తారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైతే ఆమోదించి కలెక్టర్‌కు నివేదిస్తారు. అనంతరం గుర్తింపు కార్డు జారీ చేస్తారు.

ట్రాన్స్‌జెండర్‌కు గుర్తింపు పత్రం అందిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవికుమార్

జిల్లాల వారీగా కార్డులు ఇలా..

● జిల్లా	● జారీ చేసిన కార్డులు	● పరిశీలనలో ఉన్నవి
కుమురంభీం	24	10
నిర్మల్	15	32
ఆదిలాబాద్	23	07
మంచిర్యాల	15	01

ఆర్థిక పునరావాస పథకంతో ప్రయోజనాలు..

సాధారణంగా ట్రాన్స్‌జెండర్లకు ఇళ్లు అద్దెకిచ్చేందుకు చాలా మంది నిరాకరిస్తుంటారు. పనిలో చేర్చుకునేందుకు వెనుకడుగు వేస్తుంటారు. అధికారికంగా కార్డు జారీ కావడంతో.. సమాజంలో వారికి ఓ గుర్తింపు వస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందొచ్చు. వారితో భిక్షాటన మాన్పించి స్వయం ఉపాధితో గౌరవప్రద జీవనం సాగించేలా 'ఆర్థిక పునరావాస పథకం' అమలు చేస్తున్నారు. కుట్లు, అల్లికలు, ఫ్యాషన్, ఎంబ్రాయిడరీ, మొబైల్ రిపేరింగ్, ఆరోగ్య సేవలపై.. ఇలా వారికిష్టమైన రంగాల్లో రాణించేలా శిక్షణ ఇచ్చేలా చూస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు కొలువుల్లోనూ వివక్ష లేకుండా ఉంటుంది. ఇప్పటికే ఈ పథకం కింద కుమురంభీం జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు.. ఇద్దరికి రూ.50 వేల చొప్పున కలెక్టర్ చెక్కులు అందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 మందికి గుర్తింపు కార్డులు అందుకోగా.. మరో 10 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో ఇలాంటి వారు సుమారు 70-80 మంది వరకు ఉండవచ్చని అధికారుల అంచనా. కానీ సరైన అవగాహన లేక దరఖాస్తులు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

రూ.50 వేలతో చిరు వ్యాపారం

- సౌజన్య, ట్రాన్స్‌జెండర్, కాగజ్‌నగర్

స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రూ.50 వేలు ఆర్థిక సాయం అందించింది. దీంతో చిన్న కిరాణా కొట్టు పెట్టుకున్నాం. ఈ నిధులు దేనికీ సరిపోవడం లేదు. ఇంకాస్త పెంచి ఇస్తే బాగుంటుంది. మరింత మందికి సాయం అందించి ఉపాధి చూపాలి.

వైద్య సేవలకు మైత్రీ ట్రాన్స్‌క్లినిక్‌లు..

చర్మ, సుఖ వ్యాధులు.. వివిధ ఆరోగ్య సమస్యలు ఎదురైనపుడు కొందరు వైద్యులు సేవలందించేందుకు వెనుకడుగు వేస్తున్నారని ట్రాన్స్‌జెండర్లు ఆసుపత్రులకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది. ఇలాంటివి అధిగమించేందుకు ప్రతి జిల్లాలో మైత్రీ ట్రాన్స్‌క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో వారానికి ఒక రోజు వైద్య సేవలు, కౌన్సెలింగ్ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ట్రాన్స్‌జెండర్‌కే ఆరోగ్య సేవలపై శిక్షణ ఇచ్చి వీటిలో నియమించనున్నారు. ఒక ప్రత్యేక వైద్యుడిని నియమించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో దీని కోసం ప్రత్యేక గదిని కేటాయించారు. త్వరలో సీఎం అన్ని జిల్లాలో వర్చువల్ విధానంలో వీటిని ప్రారంభిస్తారని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

- పి.రవికుమార్, జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి

ట్రాన్స్‌జెండర్లు పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ద్వారా పరిశీలించి కలెక్టర్‌కు నివేదిస్తాం. కార్డు జారీ అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందొచ్చు. వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

అలా చూస్తారు.. ఇలా చిత్రిస్తారు


బీఆర్ అంబేడ్కర్ చిత్రం

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: చిత్రాలు గీయడం అందరికి సాధ్యం కాదు. కొందరు వెన్నతో పెట్టిన విద్యగా అలవోకగా చిత్రిస్తారు. ఆ కోవలోనే నిర్మల్ పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన యువ చిత్రకారిణిగా దుమ్మ శ్రావణి రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచి రాత పుస్తకాల్లో బొమ్మలు వేయడం ఆమెకు అలవాటుగా మారింది. ఏదైనా చిత్రం కన్పిస్తే అచ్చుగుద్దినట్లు బొమ్మగీసేస్తారు. బీఆర్ అంబేడ్కర్, అబ్దుల్ కలాం, మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, స్వామి వివేకానందుడు వంటి మహనీయుల చిత్రాలను పెన్సిల్‌తో గీశారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, తదితరుల చిత్రాలు సైతం అలవోకగా గీస్తూ మెప్పిస్తున్నారు. ఫొటోలు చూసి అలాగే ఉన్నది ఉన్నట్లు గీస్తారు. ఇంటి గోడలపై నెమలి, పువ్వులు, ప్రకృతి అందాలు, గోడలపై అల్లికలతో ఆకృతులు అనేక రకాల చిత్రాలు రంగు పెన్సిల్‌తో గీస్తున్నారు. జన్మదినాలు, వివాహాది శుభకార్యాలకు బహుమతులు ఇచ్చే వారు శ్రావణికి ముందు చెబితే ఎలాంటి చిత్రాన్ని అయినా పెయింటింగ్ చేసి ఇస్తున్నారు. ఆమె చేతి నుంచి రూపుదిద్దిన చిత్రాలు చూసిన పలువురు అభినందిస్తున్నారు.


మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రం

నెమలిని చిత్రిస్తున్న యువ చిత్రకారిణి శ్రావణి

ఔట్‌పాస్ ఇవ్వడం లేదని డయల్ 100కు విద్యార్థి ఫోన్

బాసర(ముధోల్), న్యూస్‌టుడే: బాసర ఆర్జీయూకేటీలోని ఓ విద్యార్థి తాను ఇంటికి వెళ్లడానికి ఔట్‌పాస్ ఇవ్వడం లేదని ఏకంగా డయల్ 100కు ఫోన్ చేశాడు. బాసర పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని విశ్వవిద్యాలయం అధికారులతో మాట్లాడారు. దసరా పండగకు రెండు రోజుల్లో అందరికీ సెలవులు ఇస్తామని, ఇప్పుడు ఇవ్వడం కుదరని వారు చెప్పారు. ఇదే విషయాన్ని విద్యార్థికి పోలీసులు వివరించారు.

నేటి నుంచి ఓటరు నమోదు ప్రక్రియ

● పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి సమరం

2019 జాబితా ప్రకారం..

విభాగం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఉపాధ్యాయ	15,892	7,322	–	23,214
పట్టభద్రులు	1,35,218	61,077	26	1,96,321

ఈనాడు, కరీంనగర్: మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు ప్రక్రియ సోమవారం ప్రారంభం కానుంది. పై నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 జిల్లాలున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఇప్పటికే కలెక్టర్లు నమోదుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశముంది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్కూల్ అసిస్టెంట్, జేఎల్‌లు(జూనియర్ లెక్చరర్లు), డీఎల్‌లు(డిగ్రీ లెక్చరర్లు), యూడైస్‌లో నమోదైన ప్రైవేటు పాఠశాలల్లోని టీచర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది.

డిసెంబరు 30న తుది జాబితా

ప్రస్తుతం ఈ స్థానం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కె.రఘోత్తమ్‌రెడ్డి కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 29తో వీరి పదవీ కాలం ముగియనుంది. ఈ ఏడాది నవంబరు మొదటి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం విధివిధానాలను జిల్లాలకు పంపించింది. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగనుంది. సవరణలు, ఆక్షేపణలకు గడువు ఇచ్చి డిసెంబరు 30న తుది ఓటరు జాబితా వెల్లడించనున్నారు.

కొత్తగా నమోదు చేసుకోవాల్సిందే

దాదాపు అయిదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. అప్పుడు ఓటేసినా.. వేయకున్నా ఇప్పుడు మళ్లీ కొత్త జాబితానే అధికారులు రూపొందిస్తారు. దీని ప్రకారమే త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముంది. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ఓటర్లున్నారు. ఈ సారి 15 జిల్లాల పరిధిలో పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయ ఓటును నమోదు చేసుకోవాలి. ఫారమ్-18 ద్వారా వివరాలు నమోదు చేసి సీఈవో తెలంగాణ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. డిగ్రీ మార్కుల మెమోతో పాటు ఆధార్ సహా ఇతర పత్రాలను జోడించాలి. పత్రాలను తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలి. 2021 నవంబరులోగా డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల స్థానానికి ఓటు నమోదు చేసుకోవచ్చు. మరోవైపు ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసేవారు కూడా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి నమోదుకు శ్రీకారం చుడుతున్నారు.

వైద్యం వికటించి వివాహిత మృతి

శ్రీలత

నస్పూర్, న్యూస్‌టుడే: పీఎంపీ వైద్యం వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది. ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ పురపాలిక నాగార్జునకాలనీలోని సింగరేణి క్వార్టర్‌లో నివాసం ఉండే చింతం రాజు భార్య శ్రీలత(24)కు శుక్రవారం జ్వరం వచ్చింది. జ్వర తీవ్రత ఎక్కువ కాగా రాపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ మూడేళ్లుగా స్థానికంగా పీఎంపీగా ప్రాక్టీస్ చేస్తుండగా శనివారం అతడిని పిలిచాడు. మొదట ఆమెకు సెలైన్ ఎక్కించాడు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో మధ్యలోనే సెలైన్ తొలగించి ఓ ఇంజక్షన్ ఇచ్చాడు. వైద్యం వికటించి ఆమె వాంతులు, మల, మూత్ర విసర్జన చేసుకోవడంతో భర్త మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. అనంతరం మృతి చెందారు. ఈ మేరకు పీఎంపీ వైద్యుడు ప్రశాంత్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

కుమార్తె పుట్టిన రోజున..

వీరి అయిదేళ్ల కుమార్తె అన్విత పుట్టిన రోజు శనివారం కావడంతో సంతోషంగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలనుకున్నారు. అంతలో మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

EENADU
Classifieds

BUSINESS SERVICES

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

JOBS

Wanted: Sales Executive (Experience & Fresher also), Technician ITI Diesel Mechanical (For Good Salary Experience in Automobiles), Spare Parts Incharge (Experience), Service Advisors - 02 (Experience). From Prakash Hyundai Car Showroom, Mancherial Branch Gadderagadi, Contact numbers. For Sales: 86866 36865, 90149 40949. For Service: 99632 18395, 85558 49696.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 300/- Only
Colour Rs. 350/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97631
90005 66042

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 90005 66042
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11479

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా...

నిర్మల్ 97053 46693
భైంసా 63099 94649
ఖానాపూర్ 96401 62091

?: నర్సాపూర్(జి) గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్తు స్తంభం ఓ వైపుకు వంగి ప్రమాదకరంగా మారింది. **-వల్లపు రాజు, గ్రామస్థుడు**

✓ విద్యుత్తు స్తంభాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే సమస్య పరిష్కరిస్తాం.

-శ్రీనివాస్, ఏఈ

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

భైంసా గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పాంగ్రి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. భైంసా గ్రామీణ ఎస్సై జి.శ్రీనివాస్‌యాదవ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాంకూరే గణేష్ (26) కూలీ పని చేస్తుంటాడు. వచ్చిన డబ్బులతో నిత్యం మద్యం తాగుతూ భార్య, తల్లితో గొడవకు దిగేవాడు. శనివారం సాయంత్రం ఎప్పటిలాగే మద్యం తాగి వచ్చి భార్య, తల్లితో గొడవపడి చనిపోతానని ఇంట్లో నుంచి వెళ్లి పోయాడు. ఎంతకీ ఇంటికి రాకపోయేసరికి సోదరుడు, తల్లి గాలింపు చేపట్టగా గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకుని కొన ఊపిరితో కనిపించాడు. వెంటనే భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు.

చెరువులో దూకి..

దిలావర్‌పూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన మీసాల భీమన్న (53) ఆదివారం వేకువజామున గ్రామ శివారులోని లింగోజీ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. భీమన్న తొమ్మిదేళ్లుగా మధుమేహం వ్యాధితో బాధపడుతున్నారు. రెండు పాదాలు చెడి పోయి ఇబ్బందులకు గురవుతున్నాడు. ఆసుపత్రుల చుట్టూ తిరిగినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణం చెందారు. ఏఎస్సై భీమ్‌రావు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

దసరాలోపు నిధుల విడుదలకు హామీ

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, తదితరులు

భైంసా, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను దసరాలోపు ప్రభుత్వం చెల్లిస్తుందని మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని ప్రజా భవన్‌లో జిల్లా ఇన్ఛార్జి మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. గొల్లమాడ హనుమాన్ ఆలయానికి నిధులు మంజూరు చేయాలని, ఉపాధిహామీ పథకంలో నిర్మించిన సీసీ రహదారులు, కాలువలు, జీపీ భవనాల బిల్లులు చెల్లించాలని కోరినట్లు వివరించారు. పండుగ లోపు పెండింగ్ బిల్లులతో పాటు రైతు రుణమాఫీని పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఉత్తమ సేవలకు ఎల్లప్పుడు గుర్తింపు

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు అందించిన సేవలను విద్యార్థులు ఎల్లప్పుడు గుర్తించుకుంటారని మండల విద్యాధికారి కస్తూరి శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొండి సుధాకర్ ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు అశోక్‌రెడ్డి, సిద్ధిరాం, కుంట అశోక్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, కాల్వ ఆలయ ఛైర్మన్ మహేష్, ఉపాధ్యాయులు రోజారాణి, సరళ, లక్ష్మి పాల్గొన్నారు.

వ్యర్థాల కుప్పలు.. పట్టించుకోకుంటే తిప్పలు

పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, గుర్రపుడెక్క

అస్తవ్యస్తంగా ఉన్న మెట్లు

నిర్మల్, న్యూస్‌టుడే: మరో నాలుగు రోజుల్లో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయి. వాటిని నిమజ్జనం చేసే ధర్మసాగర్, బంగల్‌పేట్ (వినాయక్‌సాగర్), కంచెరోని చెరువుల ప్రాంతాల్లోని బతుకమ్మ ఘాట్‌లు అస్తవ్యస్తంగా మారాయి. బతుకమ్మ ఘాట్ నుంచి చెరువులోకి దిగేందుకు ఉన్న మెట్లు అధ్వానంగా మారాయి. వ్యర్థాలు పేరుకుపోయాయి. నాచు, పిచ్చిమొక్కలు, గుర్రపుడెక్కలు అవరోధంగా ఉన్నాయి. బతుకమ్మ వేడుకల ప్రారంభానికి వారం రోజుల ముందు నుంచి వాటిని నిమజ్జనం చేసే ప్రాంతాల్లో పరిశుభ్రత, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉన్నా.. మున్సిపల్ అధికారులు అవేమీ పట్టించుకోలేదు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు సమయం ఉండటంతో ఇప్పటికైనా బతుకమ్మ ఘాట్ వద్ద రక్షణంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతోపాటు దారి మెట్లకు మరమ్మతులు, నాచు, గుర్రపుడెక్క తొలగింపు పనులు, విద్యుత్తు దీపాల ఏర్పాటు, ఇతరత్రా పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషన్ సి.వి.ఎన్.రాజును సంప్రదించగా.. బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయించడంతోపాటు చెరువుల్లోకి దిగేందుకు మెట్లకు మరమ్మతులు, ఇతరత్రా శుభ్రత పనులు చేయిస్తామని చెప్పారు.

చిన్నారికి కూచిపూడిలో అవార్డుల పంట

హైదరాబాద్‌లో నృత్యం చేస్తున్న బాలిక

తాను అందుకున్న అవార్డులతో చిన్నారి గురుత్రయని

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నారులను అభిరుచికి అనుగుణంగా ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు.. ఈ కోవకు చెందిన 9వ తరగతి చదువుతున్న బాలిక కూచిపూడి నృత్యంలో అద్భుతంగా రాణిస్తోంది. నిర్మల్ పట్టణం బుధవార్‌పేట్‌కు చెందిన నేరెళ్ల భువన, శ్రీనివాస్ దంపతుల కూతురు గురుత్రయని కూచిపూడి నృత్యంలో ప్రతిభకనబరుస్తోంది. ఆమెకున్న ఆసక్తిని తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సహించడంతో రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో పాల్గొని అనేక పురస్కారాలు అందుకుంటోంది. హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఈ బాలిక ప్రతిభను గుర్తించి నందమూరి నంది అవార్డు, భారత్ ఆర్ట్స్ అకాడమీ నేతృత్వంలో జయహో తెలంగాణ పురస్కారం, శ్రీఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి, వినాయక చవితి సంబరాల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో జయకేతనం ఎగురవేయడంతో నాట్య మయూరి అవార్డు దక్కించుకుంది. నిర్మల్ దివ్యానగర్‌కు చెందిన నృత్యమాల నాట్య అకాడమీ శిక్షకురాలు అంజలిరెడ్డి వద్ద తాను శిక్షణ పొందుతున్నానని చిన్నారి పేర్కొంది. నృత్య పోటీల్లో పాల్గొని అవార్డులు సొంతం చేసుకోవడంతో స్థానిక కళాకారులు, అధికారులు అభినందనలు అందుకుంటోంది.

వృత్తి బోధన.. ప్రవృత్తి రచన

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:

రాంనరేశ్‌కుమార్

వకుళాభరణం రాంనరేశ్‌కుమార్.. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌కు చెందిన ఈయన వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. కొద్దిరోజుల క్రితం వరకు పట్టణంలోని బంగల్‌పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. ఆ సమయంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే తనలోని కళాతృష్ణ తీర్చుకునేందుకు రచయితగా మారారు. కవితలు రాస్తూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. సమకాలీన అంశాలను కాకుండా పోరాటయోధుల చరిత్రను ఆయన పద్యాల రూపంలో తీసుకొచ్చారు. ప్రస్తుతం పదోన్నతి పొందిన ఆయన భైంసా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.

108 మంది వీరుల చరిత్రతో..

దేశానికి స్వాతంత్ర్యం రావడం వెనుక ఎన్నో పోరాటాలు, మరెందరివో త్యాగాలు న్నాయి. కొంతమంది వీరుల చరిత్ర మాత్రమే మనలో చాలా మందికి తెలుసు. నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేస్తూనే, అప్పుడు పోరాటాలు సాగించిన ఎంతోమంది వీరుల చరిత్రను పద్యరూపంలో తీసుకొచ్చారు. ఇలా ఒకరు కాదు, ఇద్దరు కాదు.. 108 మంది వీరుల చరిత్రను ఆయన వివరించే ప్రయత్నం చేశారు. 'వినుర భారతీయ వీర చరిత' పేరుతో పద్యపుస్తకాన్ని సిద్ధంచేసి ముద్రించారు.

గవర్నర్ అభినందన..

ఆయన రూపొందించిన పుస్తకం రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ చూసి అభినందించారు. ఈ మేరకు ఆయన ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం సందేశ పత్రాన్ని పంపించారు. నేటి యువత, పాఠకుల్లో ఇలాంటి వీరుల చరిత్రతో కూడిన పద్యాలు దేశం పట్ల ప్రేమను, గౌరవాన్ని ఇనుమడింపజేస్తాయని అందులో పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి పుస్తకం చదవాలని, ఉపాధ్యాయులు- చరిత్ర అధ్యాపకులకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. తెలుగు సాహిత్యానికి ఊతమిచ్చే ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు.

మిత్ర మండలి కార్యవర్గం ఎన్నిక

భైంసా, న్యూస్‌టుడే : పట్టణంలోని మున్నూరు కాపు మిత్రమండలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో మిత్రమండలి అధ్యక్షుడిగా గాలి రవి, ప్రధాన కార్యదర్శిగా పెద్దకాపు గజ్జారాం, సంయుక్త కార్యదర్శిగా బండెల శంకర్, ఉపాధ్యక్షుడిగా రావుల పోశెట్టి, కోశాధికారిగా కార్గాం వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. ఆకుల గోపాల్, డా.పోశెట్టి, మెంచు గంగయ్య, అల్లకొండ రాజేశ్వర్, మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ..

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.మహేందర్, గౌరవాధ్యక్షుడిగా మిట్టపెల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.సదానందం, కోశాధికారిగా వై.సాయన్న, రాష్ట్ర కౌన్సిలర్లుగా సంధ్యారాణి, జి.మైసాజీ ఎంపికయ్యారు. రెండేళ్లపాటు నూతన కార్యవర్గం పదవిలో కొనసాగుతుందన్నారు.

మేత కోసం ఇల్లెక్కిన మేక

ఆకలి తీర్చుకునేందుకు ఓ మేక ఏకంగా ఇంటి మీదకు ఎక్కింది. కొమ్మలు అందుకునే క్రమంలో ఇవి ఒక్కోసారి బైక్, కార్లు ఎక్కడం చూస్తుంటాం. ముథోల్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ఓ పాత ఇంటిపై మొక్కలు పెరిగాయి. వాటి ఆకులను తినేందుకు ఇలా మేకలు అక్కడికి చేరింది.

- ముథోల్, న్యూస్‌టుడే

మర్కటం.. జనం సంకటం

నిర్మల్ పట్టణంలోని కబుతర్‌కమాన్-గాంధీచౌక్ మార్గంలో కోతుల హంగామా

అడవుల్లో పండ్ల చెట్లు తగ్గడంతో వానరాలు జనావాసాలపై పడుతున్నాయి. అటవీ ప్రాంతాల్లో సంచరించే ఈ కోతులు పల్లెలు, పట్టణాల్లో గుంపులుగా సంచరిస్తున్నాయి. ఆహారం, నీళ్ల కోసం జనాలపై దండెత్తుతున్నాయి. వాటిని అదిలిస్తే, వెళ్లగొట్టాలని ప్రయత్నిస్తే దాడులకు పాల్పడుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులెవరూ పట్టించుకోని కారణంగా వాటి సంతతి పెరిగి జనాలకు సంకటంగా మారాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని కబుతర్‌కమాన్ నుంచి గాంధీచౌక్ వెళ్లే ప్రధాన రోడ్డుపై వానర గుంపు ప్రజల రాకపోకలకు కాసేపు నిలిపివేసింది. వందల సంఖ్యలో ఉన కోతులు రోడ్డుపై సంచరిస్తుంటే ఆ వైపు ప్రజలు వెళ్లడానికి భయాందోళన చెందారు. కాసేపటికి అక్కడి నుంచి అవి వెళ్లిపోవడంతో యదావిధిగా రాకపోకలు సాగాయి. **- న్యూస్‌టుడే, నిర్మల్**

అంత్యక్రియలకు సాయం అందజేత

కుంటాల: మండలంలోని కల్లూరు ఈజీఎస్ క్షేత్రసహాయకుడు గైని రాందాస్ (40) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. అంత్యక్రియల నిమిత్తం ఈజీఎస్ ఆధ్వర్యంలో హెచ్ఆర్ మేనేజరు సుధాకర్ తక్షణ సాయంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.20 వేలు అందజేశారు. ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఏపీఓ నవీన్, డీఆర్డీఓ సీసీ గంగాప్రసాద్ పాల్గొన్నారు.

పదవికి రాజీనామా

నిర్మల్: నవ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశానని మెరుగు మధుకర్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని కారణాలతో ఈ రాజీనామా చేశానని, ఇకపై నవ సంఘర్షణ సమితితో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

తీగలో తీగలై

విద్యుత్ నియంత్రికను చుట్టి స్తంభానికి ఎగబాకిన తీగ జాతి మొక్క

తీగజాతి మొక్కలు ఎత్తుగా ఉన్న వాటిని ఆధారాలు చేసుకుని ఎగబాకి చుట్టేస్తాయి. ఇక్కడ మాత్రం విద్యుత్తు తీగలను ఆధారంగా చేసుకుని పైకి ఎగబాకడమే కాకుండా విడదీయలేనంతగా మమేకమయ్యాయి. బత్తీస్‌గడ్ వద్ద చెట్ల గుంపులో ఉన్న ఈ నియంత్రిక చుట్టి, స్తంభానికి ఎగబాకాయి. చుట్టూ పిచ్చి మొక్కలు కూడా పెరగడంతో అటుగా వెళ్లే పశువులు, గొర్రెల కాపరులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది.

-చిత్రం: న్యూస్‌టుడే, నిర్మల్

భాజపా సభ్యత్వ నమోదు

సారంగాపూర్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి శ్రేణులు మరింత కృషి చేయాలని భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు కోరారు. ఆదివారం మండలంలోని చించోలి(ఎం), బీరవెల్లి, వంజర్ గ్రామాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. భాజపా మండలాధ్యక్షుడు కరిపె విలాస్, నాయకులు సాహెబ్‌రావు, కొరిపెల్లి రాజేశ్వర్‌రెడ్డి, సాదు రాంరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు లేక చీకటిమయం

ముథోల్(బాసర), న్యూస్‌టుడే: బాసర ప్రయాణ ప్రాంగణం నుంచి ఆలయం వరకు రహదారికి ఇరువైపులా వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. బాసర నవరాత్రి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చి సరస్వతి అమ్మవారిని దర్శించుకుంటారు. నవరాత్రి ఉత్సవాల వేళ భక్తులు, గ్రామస్థులు ప్రయాణ ప్రాంగణం నుంచి ఆలయం వరకు నడుచుకుంటూ వస్తారు. విద్యుత్తు స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ ఈఓ, ఆలయ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

పడవలో విహరిస్తున్న డీఆర్డీఓ విజయలక్ష్మి, సెర్ప్ డైరెక్టర్ రజిత

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుకు చర్యలు

కడెం: కడెం జలాశయం దిగువన ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో కడెంలోని మత్స్యకారుల కుటుంబాల స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేప పిల్లలు పెంచుకునేలా ప్రోత్సహించనున్నట్లు డీఆర్డీఏ సెర్ప్ డైరెక్టర్ రజిత, డీఆర్డీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇప్ప పరకతో నూనెను తయారు చేసే యంత్రాలను ఆదివారం ఐకేపీ కార్యాలయంలో పరిశీలించారు. అనంతరం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని, పాండ్స్‌ను పరిశీలించారు. కడెం ప్రాజెక్టును సందర్శించి జలాశయంలో పడవలో విహరించారు. ఏపీఎం రాజారాం, ఏపీఓ జయదేవ్, సిబ్బంది పాల్గొన్నారు.

అవస్థలు తీరేదెన్నడు..!

గుంతలతో ఉన్న రహదారి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరానగర్ నుంచి గొల్లపేట్ మీదుగా శాస్త్రినగర్, 61వ జాతీయరహదారికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన మార్గమది. నిత్యం పెద్దసంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఎప్పుడైనా శివాజీచౌక్ ప్రాంతంలో రహదారి దిగ్బంధానికి గురైతే ప్రత్యామ్నాయ మార్గంగా దీన్నే వాడుతుంటారు. అలాంటి రోడ్డు ఇప్పుడు గుంతలు తేలి అధ్వానంగా మారింది. వాహనదారులకు నిత్యకష్టాలను పరిచయం చేస్తోంది. కొద్దిరోజుల క్రితం మరమ్మతుల పేరిట చిప్స్‌తో అక్కడక్కడ గుంతలు పూడ్చినప్పటికీ అది తాత్కాలికమే అయ్యింది. వర్షాలతో అది మొత్తం తొలగిపోయింది. పరిస్థితి మరింత దారుణంగా మారింది. గుంతలు తప్పించలేక, కంకర, ఇసుకలో వాహనాన్ని సక్రమంగా నియంత్రించలేక చోదకులు నానాతిప్పలు పడుతున్నారు. రహదారి దుస్థితి కారణంగా వాహనాల జీవిత కాలం దెబ్బతినడమే కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు బాగుచేయాలని ఇందిరానగర్, గొల్లపేట్, శాస్త్రినగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

మరిచారా.. విస్మరించారా..!

చెరువు వద్ద చెత్తకుప్ప

పట్టణంలోని బంగల్‌పేట్ వినాయకసాగర్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇటీవల వినాయక నవరాత్రుల నేపథ్యంలో ఇక్కడే విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఆ సమయంలో పోగైన చెత్త, ఇతర పాడైపోయిన వస్తుసామగ్రి మొత్తం అక్కడే ఉండిపోయింది. దాదాపు పదిరోజులు గడుస్తున్నా ఇంకా అక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టడం లేదు. స్థానికులు బట్టలుతికేందుకు, సరదాగా చేపలు పట్టేందుకు, స్నానం చేసేందుకు చెరువుకు వస్తుంటారు. చెరువు కట్టపై ఉదయం, సాయంత్రం నడకకు వెళ్లేవారున్నారు. తొలగించని చెత్త కారణంగా వీరందరికీ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కళ్లముందు కనిపిస్తున్న పరిస్థితిని చూసి శుభ్రత విషయాన్ని అధికారులు మర్చిపోయారా, లేక కావాలనే పట్టించుకోవడం లేదా అని స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించి చెరువునీటిలో, ఒడ్డుపైన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నిర్మల్ పట్టణం**

లక్ష్మణచాందలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

సారంగాపూర్‌లో..

కుంటాలలో..

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. 2005-06 సంవత్సరంలో ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఇరవై సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులతో కూర్చుని ఆట, పాటలతో సందడి చేశారు.

సారంగాపూర్: మండలంలోని సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. సారంగాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులు 26 ఏళ్లకు ఒకచోట కలుసుకున్నారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులను సత్కరించారు. అనంతరం సామూహిక విందులో పాల్గొన్నారు.

కుంటాల: కుంటాల ఉన్నత పాఠశాల 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులుగా మారి అల్లరి చేష్టలతో నృత్యాలు, కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులతో కూర్చుని ఆట, పాటలతో సందడి చేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఆటల్లో రాణించాలి

SCHOOL GAMES FEDE
NIRMAL DISTRI

మాట్లాడుతున్న గ్రామీణ సీఐ నైలునాయక్

భైంసా, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుని రాణించాలని పట్టణ, గ్రామీణ సీఐలు గోపీనాథ్, నైలు నాయక్ అన్నారు. పట్టణంలోని ఖేలో ఇండియా కేంద్రంలో ఆదివారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14, అండర్-17 బాల, బాలికల రెజ్లింగ్ పోటీలను ప్రారంభించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.రవీందర్‌గౌడ్, మాజీ డీవైఎస్‌వో ఎం.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు బుచ్చి రామారావు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన కేజీబీవీ విద్యార్థులు

కరాటే పోటీలలో బహుమతులు అందుకుంటున్న మస్కాపూర్ కేజీబీవీ విద్యార్థులు

ఖానాపూర్ గ్రామీణం : నిర్మల్‌లో ఆదివారం నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో మండలంలోని మస్కాపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ఎస్‌వో సునీతరాణి తెలిపారు. విద్యార్థినులు బాణావత్ కీర్తన, హరిప్రియ, గౌతమి, సంజన, శాంతిప్రియ, అర్చన, కావేరి, మాధవి వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ఖానాపూర్ గ్రామీణం: మండలంలోని పాత ఎల్లాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. అండర్-17 వాలీబాల్ విభాగంలో పదో తరగతి విద్యార్థి మస్తాన్, అండర్-14 కబడ్డీ విభాగంలో 8వ తరగతి విద్యార్థి బన్నీ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

నేడు మున్సిపల్ కార్యాలయ ముట్టడి

నిర్మల్ పట్టణం: జిల్లా కేంద్రంలో టిప్పుసుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ ముట్టడి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి పాలకవర్గంపై ఒత్తిడి పెంచాలన్నారు.

రహదారుల మరమ్మతులకు మోక్షమెప్పుడో..?

అడ్డరోడ్డు-మన్మద్ రహదారి దుస్థితి ఇలా..

లోకేశ్వరం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లోకేశ్వరం మండలంలోని రహదారులన్నీ గుంతలమయంగా తయారయ్యాయి. అడుగు తీసి అడుగేయాలంటే గుంతలో పడాల్సిందే అన్న చందంగా పరిస్థితి ఉంది. మన్మద్ అడ్డ రోడ్డు నుంచి మన్మద్ మీదుగా లోకేశ్వరం వరకు, మన్మద్ నుంచి రాజురా మీదుగా లోకేశ్వరం వరకు, రాయపూర్ కాండ్లి నుంచి వట్టోలి వరకు, సేవాలాల్ తండా నుంచి హావర్గ వరకు, పంచగుడి నుంచి కన్కాపూర్ వరకు గల పంచాయతీ రాజ్ రహదారులు పూర్తిగా పాడవడంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. పంచగుడి నుంచి అబ్దుల్లాపూర్ మీదుగా ముథోల్ మండలం విఠోలి తండా వరకు గల రహదారికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం, టెండరు ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉండగా మిగిలిన రహదారుల మరమ్మతుల ఊసే కనిపించడం లేదు. ఆయా గ్రామాభివృద్ధి కమిటీల సభ్యులు గానీ దాతలు గానీ ముందుకు వచ్చి గుంతలు పూడ్చిస్తే బాగుంటుందని మండల వాసులు కోరుతున్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారంటూ ఆందోళన

మేడంపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్ ముందు సిబ్బందిని ప్రశ్నిస్తున్న వెంకటాపూర్ గ్రామస్థులు

ఖానాపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: మామడ మండలం వెంకటాపూర్ గ్రామానికి రాత్రిపూట విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారంటూ శనివారం రాత్రి ఖానాపూర్ మండలం మేడంపల్లి సబ్‌స్టేషన్ ముందు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని నిలదీశారు. కరెంటు పోయిన రోజు రాత్రంతా దోమలతో సావాసం చేయాల్సి వస్తోందని, పిల్లలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇటీవలే ఒకరు అనారోగ్యంతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడంపల్లి-వెంకటాపూర్‌కు మధ్యలో దట్టమైన అడవి, దానికి తోడు దారి సక్రమంగా లేకపోవడంతో విద్యుత్తు సమస్యలు తలెత్తినప్పుడు మరమ్మతులు చేయాలని సిబ్బందికి ఫోన్ చేస్తే డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు. మేడంపల్లి సబ్‌స్టేషన్ నుంచి వెంకటాపూర్‌కు నిరంతరం విద్యుత్తు సరఫరా ఉంటుందని, గ్రామ శివారులో నియంత్రిక ఏబీ స్విచ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఆపివేయడంతో ఆ గ్రామానికి సరఫరా నిలిచిపోతుందని విద్యుత్తు సిబ్బంది బదులిచ్చారు. వెంకటాపూర్ వాసులు దేవా, రమేష్, ప్రకాష్, గణేష్, భీంరావ్, పండిత్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu